తపస్య సంవత్సరము 08.12.2015

# ఆల్‌రౌండర్ మరియు ఎవరెడీ వారము - 2

**1. స్వమానము –** నేను సర్వ గుణాలు మరియు శక్తులతో సంపన్నంగా ఉన్న ఆల్‌రౌండ్ ఆత్మను.

– తల్లిదండ్రుల గుణాలు సహజంగానే పిల్లలలో ఉంటాయి. అందుకే, యథా తల్లిదండ్రులు తథా పిల్లలు అని అంటారు. మన తల్లిదండ్రులు సర్వ గుణాలు మరియు శక్తులతో సంపన్నులుగా ఉన్నారు కనుక ఆ గుణాలు మరియు శక్తులు మనలో కూడా ఉన్నాయి. వాటిని సతతం గుర్తుంచుకుని స్వరూపంలోకి తీసుకురావడమే ఇప్పుడు అవసరమైనది.

**2. యోగాభ్యాసం –**

1. మమ్మా-బాబాను మీ ఎదురుగా పెట్టుకోండి, వారి నుండి దృష్టిని తీసుకోండి... వారు తమ గుణాలు మరియు శక్తులతో నన్ను అలంకరిస్తున్నారు... మరియు "మాతపిత సమాన భవ" అన్న వరదానాన్ని ఇస్తున్నారు...
2. రోజంతా సర్వశక్తిమంతుడైన శివబాబా ఛత్రఛాయలో ఉండండి... వారు తమ సర్వ శక్తులతో నన్ను సంపన్నంగా చేస్తున్నారు... విశేషంగా ప్రతి ట్రాఫిక్ కంట్రోల్ సమయంలో దేహం నుండి డిటాచ్ అయ్యి పరంధామంలో సర్వశక్తిమంతుని శక్తుల ఫౌంటెన్ క్రింద కూర్చుని స్వయాన్ని శక్తులతో ఛార్జ్ చేసుకోండి...
3. అలంకరణతో కూడిన మీ దైవీ స్వరూపాన్ని మీ ఎదుటకు తీసుకురండి... మీ ఆ స్వరూపం సర్వగుణ సంపన్నమైనది... సంపూర్ణ నిర్వికారి, సర్వ కళలతో సంపూర్ణమైనది... ఇలా అభ్యాసం చెయ్యండి – ఇది నేనే... ఇది నా భవిష్య స్వరూపమే... నెమ్మది నెమ్మదిగా నా ఈ సంపూర్ణ స్వరూపం నా సమీపంగా వస్తుంది... వచ్చి నాలో కలిసిపోయింది... ఇప్పుడు నేను సర్వ గుణాలు మరియు శక్తులతో సంపన్నంగా దేవాత్మగా అయ్యాను అని ఫీల్ అవ్వండి...

**3. ధారణ - సరేనండీ అన్న పాఠాన్ని పక్కా చేసుకోవడం**

– హాఁ జీ, హాఁ జీ (సరేనండీ) అనేవారు హజూర్ (పరమాత్మ)కు మరియు సర్వాత్మలకు కూడా నచ్చుతారు. వారు పరమాత్మ ప్రియులుగా మరియు లోకప్రియులుగా అవుతారు. వారికి సర్వుల దీవెనల బలం లభిస్తుంది. అన్నింటికన్నా పెద్ద లాభమేమిటంటే వారు సర్వ కళలు/కార్యాలలో ఆల్‌రౌండర్‌గా అవుతారు.

**4. చింతన -**

– సర్వ గుణాలు ఏమేంటివి? గుణాల మాలను తయారు చెయ్యండి.
– సర్వ శక్తులు ఏమేంటివి? శక్తుల మాలను తయారు చెయ్యండి.

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! ఈ సమయంలోనే భాగ్యవిధాత భగవంతుడు అందరి భాగ్యాన్ని తయారు చేస్తారు... అందరినీ గుణాలు మరియు శక్తులతో అలంకరిస్తున్నారు... ఇప్పుడు ఎవరు ఎంతగా స్వయాన్ని సంపన్నులుగా చేసుకుంటారో, దాని అనుసారంగానే పూర్తి కల్పంలో పాత్రను పోషిస్తారు. ఇప్పుడు లేకున్న మరెప్పుడూ లేదు. ఇప్పుడు బాబా కూడా తమ పాత్రను నెమ్మదిగా ముగిస్తున్నారు. ఒక్కసారి బాబా వెళ్ళిపోతే స్వయాన్ని నింపుకునే పాత్ర కూడా పూర్తయిపోతుంది. ఏ ఆత్మ ఎంత పొంది ఉందో దాని అనుసారంగానే కల్పకల్పం వారి పాత్ర ఫిక్స్ అయిపోతుంది. మరి మనమెందుకు బాబా నుండి నిరంతరం బాబాతో జోడింపబడి ఉండి స్వయాన్ని గుణాలు మరియు శక్తులతో సంపన్నంగా చేసుకోకూడదు తద్వారా పూర్తి కల్పం హీరో పాత్రను పోషిద్దాం.